


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

EVENING EDITION

పేజీలు: 02

PM


www.suryaa.com


## హైదరాబాద్‌లో ముగిసిన ఐటీ సోదాలు.. 7కోట్లు సీజ్




హైదరాబాద్ లో మూడు రోజులుగా జరుగుతున్న ఐటీ సోదాలు ముగిశాయి. నిన్న, మొన్న హైదరాబాద్ లోని ఏడు చోట్లు ఐటీ అధికారులు తనిఖీలు చేశారు. ఫార్మా కంపెనీ యజమాని ప్రదీప్ రెడ్డి, రియల్టర్ కోట్ల నరేందర్ రెడ్డి ఇళ్లలో 7 కోట్లు స్వాధీనం చేసుకున్నారు అధికారులు. తెలంగాణ ఎన్నికల కోసమే ఈ డబ్బును సమకూర్చినట్లు ఐటీ శాఖ అధికారులు తేల్చారు. ప్రదీప్ రెడ్డి.. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి బంధువు. సోమవారం (నవంబర్13) నుంచి హైదరాబాద్ లో సోదాలు చేస్తున్నారు ఐటీ అధికారులు. సోమవారం తెల్లవారు జాము నుంచే నగరంలో ఏకకాలంలో ఫార్మా కంపెనీ యజమాని, అతని సిబ్బంది ఇండ్లలో తనిఖీలు నిర్వ హించారు. గచ్చిబౌలిలోని మంత్రి సబితా ఇంద్రారెడ్డి బంధువు ప్రదీప్ రెడ్డి ఇంటితోపాటు, కంపెనీ డైరెక్టర్లు, సిబ్బంది ఇండ్లలో సోదాలు చేశారు.మూడు రోజులుగా వారి ఇండ్లలో సాగిన దాడుల ఇవాళ ముగిశాయి.

## 29, 30 తేదీల్లో తెలంగాణలో బడులకు ఎన్నికల సెలవులు!



రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన పోలింగ్ జరగనున్నందున ఆ రోజుతో పాటు ముందురోజు కూడా ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఇవ్వనున్నారు. మొత్తం 1.06 లక్షల మంది ఉపాధ్యాయుల్లో 80 శాతం మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారు. పోలింగ్ కేంద్రాలుగా ఉండే ప్రభుత్వ పాఠశాలలకు సిబ్బంది ముందురోజు మధ్యాహ్నం నుంచే చేరుకుంటారు. ఈ నెల 29వ తేదీ ఉదయం 7 గంటలలోపే ఈవీఎంలను తీసుకునేందుకు ఉపాధ్యాయులు రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. అందువల్ల ఈ నెల 29, 30 తేదీల్లో బడులకు సెలవులని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సూచన మేరకు అధికారికంగా ప్రకటించనున్నారు.



## సినీ నటి నమిత భర్తకి నోటీసులు

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కౌన్సిల్ తమిళనాడు విభాగ ఛైర్మన్ పదవికి సబంధించి జరిగిన మోసం కేసులో సినీనటి నమిత భర్త చౌదరి సహా ఇద్దరు విచారణకు హాజరు కావాల్సిందిగా సేలం సెంట్రల్ క్రైం బ్రాంచి సమన్లు పంపింది. పరిశ్రమల కౌన్సిల్ తమిళనాడు విభాగ అధ్యక్షుడి పదవి ఇప్పిస్తామంటూ సేలం నగరానికి చెందిన ముత్తురామన్ జిల్లాలోని అమ్మాపాళయం జాకిర్ ప్రాంతానికి చెందిన గోపాల్‌స్వామి వద్ద రూ.50 లక్షల నగదు తీసుకుని మోసం చేశాడు. ఆ పదవికి నమిత భర్త చౌదరి ఇటీవల నియామకమయ్యారు. తాను మోసపోయినట్లు గోపాల్‌స్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముత్తురామన్‌తో పాటు కౌన్సిల్ జాతీయ కార్యదర్శి దుశ్యంత్ యాదవ్‌ను గత 31న అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో కౌన్సిల్ తమిళనాడు విభాగ అధ్యక్షుడు చౌదరితో పాటు ముత్తురామన్ సహాయకుడు, భాజపా రాష్ట్ర మీడియా విభాగ ఉపాధ్యక్షుడు మంజునాథ్ కూడా విచారణకు హాజరవ్వాలంటూ సూరమంగళం పోలీసులు సమన్లు పంపారు. ఆ ఇద్దరూ హాజరు కాలేదని తెలిసింది. ఈ పరిస్థితుల్లో విచారణను మంగళవారం సేలం నగర సెంట్రల్ క్రైం బ్రాంచికి బదిలీ చేసినట్లు తెలిసింది.



## టీడీపీ నేత బీటెక్ రవి అరెస్ట్

మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవికి కడప జిల్లా న్యాయమూర్తి 14 రోజులపాటు రిమాండ్ విధించారు. దీంతో ఆయన్ను పోలీసులు కడప జైలుకు తరలించారు. మొదట రవి రిమాండ్ రిపోర్టును న్యాయమూర్తి వెనక్కి పంపించారు. ఇవాళ కడప కోర్టులో ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. 10 నెలల క్రితం ఘటన జరిగితే ఇంత వరకు ఏం చేశారని పోలీసులను న్యాయమూర్తి ప్రశ్నించారు. అయితే రవిపై కడప విమానాశ్రయం వద్ద ఆందోళన కేసుతోపాటు టికెట్ బెట్టింగ్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో రవికి 41ఏ నోటీసులు ఇచ్చినట్లుగా తెలిపారు. బెట్టింగ్ కేసును ఇప్పటికిప్పుడు నమోదు చేశారని అటు రవి తరపు న్యాయవాదులు వాధించారు. ఇరు పక్షాల వాదానలు విన్న న్యాయమూర్తి రవికి రిమాండ్ విధించారు. దీంతో ఆయన్ను కడప జైలుకు తరలించారు. ఇక బీటెక్ రవిని రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కడప నుంచి పులివెందులకు వస్తుండగా పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. గన్ మెన్లు, డ్రైవర్ ను వదలేసి రవిని అదుపులోకి తీసుకొని అల్లూరి పీఎస్ కు తరలించారు. అక్కడి నుంచి నేరుగా కడపకు తీసుకెళ్లారు.



## హయత్ నగర్ లో ఉద్రిక్తత..

## కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కి ఇంట్లో పోలీసుల సోదాలు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. పలుచోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రత్యేక సోదాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అందిన సమాచారం మేరకు పలువురు అభ్యర్థుల ఇళ్లలో సోదాలు జరుగుతున్నాయి. ఇటీవల, రంగారెడ్డి జిల్లా వినాయకనగర్‌లోని హయత్‌నగర్‌లోని ఎల్‌బి నగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాస్కీ నివాసంలో పోలీసులు మంగళవారం అర్ధరాత్రి సోదాలు చేశారు. మధుయాష్కీ నివాసంలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసులు సోదాలు చేశారు. మధుయాష్కి తన ఇంట్లో పెద్ద మొత్తంలో నగదు ఉంచి డబ్బులు పంచుతున్నాడని ఫిర్యాదు రావడంతో తనిఖీ చేసేందుకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దీంతో మధుయాష్కీ మండి పడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడితోనే పోలీసులు సోదాల పేరుతో ఇంట్లోకి ప్రవేశించారని అన్నారు. మధుయాష్కీ మద్దతుదారులు పోలీసులతో కాసేపు వాగ్వాదానికి దిగారు. పోలీసులపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని మధుయాష్కీ తెలిపారు. విచారణ పేరుతో మధుయాష్కీ కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా తనిఖీ ఎలా నిర్వహిస్తారని మధుయాస్కీ వారిని ప్రశ్నించారు. అర్ధరాత్రి సోదాల పేరుతో పోలీసులు తన కుటుంబ సభ్యులను, కార్మికులను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఓడిపోతామన్న భయంతోనే ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పోలీసులను పంపారని మధుయాస్కీ ఆరోపించారు. అయితే డయల్ 100కి డబ్బు పంపిణీపై ఫిర్యాదు అందడంతో విచారణకు వెళ్లినట్లు పోలీసులు చెబుతున్నారు. తన నివాసంలో భారీగా నగదు ఉందని ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సభ్యులు మధుయాస్కీ నివాసానికి పెద్ద ఎత్తున చేరుకుని సెర్చ్ వారెంట్ లేకుండా తనిఖీ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## మూడేళ్ల అమెరికా బాలుడికి సుప్రీం సాయం

తీవ్రమైన కాలేయ సమస్యతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఓ మూడేళ్ల అమెరికా బాలుడి విషయంలో సుప్రీంకోర్టు మానవతా దృక్పథంతో ఆదేశాలిచ్చింది. నిబంధనలను కాస్త పక్కన పెట్టి బాలుడికి దూరపు బంధువైన భారతీయ యువకుడి నుంచి కాలేయం స్వీకరించడానికి అనుమతినిచ్చింది. ఈ కేసును భవిష్యత్తులో వచ్చే అవయవదానాల పిటిషన్ల విచారణలో ప్రాతిపదికగా పరిగణించబోమని స్పష్టం చేసింది. ఈ కేసులో బాధిత బాలుడు.. డీకంపోజ్డ్ బైలియరీ సిరోసిస్ (డీబీసీ) అనే వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ సమస్య ఉన్న వారు కాలేయం మార్పిడి చేయించుకుంటే తప్ప జీవించే అవకాశం ఉండదు. ఈ క్రమంలో కాలేయం ఇవ్వడానికి అతడి దూరపు బంధువైన ఓ యువకుడు ముందుకు వచ్చినప్పటికీ నిబంధనలు అడ్డుగా నిలిచాయి. కేసులో ఉన్న సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ అవయవ దానానికి అనుమతి ఇస్తున్నామని ఆదేశాలు జారీ చేసింది.

## నేడు నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు

నేడు తెలంగాణలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియకు చివరి రోజు. దీంతో ఈ నెల 30వ తేదీన ఎన్నికల పోలింగ్ బరిలో నిలిచేదెవరో ఇవాళ ఖరారు కానుంది. ఇక, నామపత్రాల పరిశీలన అనంతరం 2898 మంది అభ్యర్థులు మిగిలినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. కాగా, ఇవాళ మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణకు ఛాన్స్ ఉంది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత మిగిలిన అభ్యర్థలకు రిటర్నింగ్ అధికారులు గుర్తులు కేటాయించనున్నారు. గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీలు, స్వతంత్రులకు వరుస క్రమంలో జాబితా తయారు చేయనున్నారు. వాటి ఆధారంగా బ్యాలెట్ రూపొందించి ఈ నెల 30న పోలింగ్ నిర్వహించనున్నారు. అయితే, మొత్తం నామినేషన్లు 3,504 వచ్చాయి. 2,898 నామినేషన్లకు ఎన్నికల అధికారులు ఆమోదం తెలిపారు. 606 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అత్యధికంగా గజ్వేల్‌లో 114 నామినేషన్లు నమోదు అయ్యాయి. మేడ్చల్‌లో 67 మంది, కామారెడ్డిలో 58 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. కొడంగల్‌లో 15 మంది బరిలో నిలిచారు. ఇక, నారాయణపేటలో అతి తక్కువగా ఏడుగురు అభ్యర్థులు మాత్రమే అసెంబ్లీ ఎన్నికల పోటీ చేస్తున్నారు. నామినేషన్ల పరిశీలన, స్క్రూటీనిలో ఆర్వోలు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని సీఈఓ కార్యాలయానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయి. 119 నియోజకవర్గాల్లో రెబెల్స్ ను బుజ్జగించే పనిలో ప్రధాన పార్టీలు ఉన్నాయి.





---




# ... వార్

ELECTION SPECIAL 2023

### అమిత్ షా పర్యటనలో మార్పు.. 18న రాక



బీజేపీ అగ్రనేత అమిత్ షా రాష్ట్రంలో నిర్వహించనున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో స్వల్ప మార్పులు జరిగాయి. ఈ నెల 17వ తేదీన ఆయన రాష్ట్రానికి రావ లసి ఉండగా.. ఆ కార్యక్రమాలన్నీ ఒకరోజు వాయిదా పడ్డాయి. ఈనెల 18న రాష్ట్రానికి రానున్నట్లు బీజేపీ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈనెల 18వ తేదీన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన తర్వాత నల్లగొండ, వరంగల్, గద్వాల, రాజేంద్ర నగర్‌లలో జరిగే బహిరంగ సభల్లో షా పాల్గొంటారు.



### కాంగ్రెస్ వస్తే.. ఆరు నెలలకో సీఎం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్**

'కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం మాజీ మంత్రి జానారెడ్డి సహా 11 మంది అభ్యర్థులు రెడీగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్త సీసాలో పాత సారా లాంటిది. సీల్డ్ కవర్ సీఎంలు, అంతర్గత కుమ్ములాటలు నిత్యకృత్యం. కాంగ్రెస్ ఇస్తున్న గ్యారంటీల సంగతేంటోగానీ ఆరు నెలలకో సీఎం మాత్రం గ్యారంటీ'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారమిక్కడ జరిగిన తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. సుస్థిర ప్రభుత్వం, దృఢమైన నాయకత్వం ఉంటేనే తెలంగాణ అభివృద్ధి నిరంతరంగా సాగుతుందన్నారు. 'ఎవరు అవునన్నా, కాదన్నా తొమ్మిదిన్నరేళ్లలో మాకు నికరంగా దొరికిన ఆరున్నరేళ్లలో అసాధారణ విజయాలు సాధించాం. తెలంగాణ భూతల స్వర్గమైందని చెప్పడం లేదు. సమస్యలు నిరంతరం ఉంటూనే ఉంటాయి. వాటిని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. కేసీఆర్ ప్రజల మనిష్, ఆయన నాయకత్వంలోనే తెలంగాణ నేడు దేశానికి దిక్సూచీగా మారింది. మా పార్టీ ఎమ్మెల్యేలపై అక్కడక్కడా అసంతృప్తి ఉన్నా బీఆర్ఎస్‌కే ఓటర్లు మద్దతు పలుకుతారు. మేము దైవాంశ సంభూతులం కాదు. అందరినీ సంతృప్తపరచడం సాధ్యం కాదు. ఏ రకమైన ప్రభుత్వం కావాలో మీరే ఎంచుకోండి'అని కేటీఆర్ పేర్కొన్నారు.



### కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాళ్ల కరెంటు ఊడగొడతాం

**టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

తెలంగాణ సాధన పేరిట అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం గడితే రాష్ట్రంలోని నిరుద్యోగులు అడవి బాట పట్టడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఉద్యోగాల కోసం పరీక్షల యుద్ధం చేస్తున్న నిరుద్యోగ యువత దిక్కుతోచక అటవీబాట పట్టే పరిస్థితి వస్తే, నక్సలైట్ ఉద్యమం పునరావృతమైతే.. ఈ ప్రభుత్వంలో ఒక్కరూ మిగిలే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. 1,200 మంది యువత ఆత్మ బలిదానాలకు చలించి కాంగ్రెస్ పార్టీ మిగులు బడ్జెట్‌తో ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని, కానీ కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందని ఆరోపించారు. రాష్ట్రం వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని ముందు వరుసలో ఉండి పోరుసల్పిన నిరుద్యోగులు..తెలంగాణ వచ్చినా ఉద్యోగ నియమాకాలు లేక వయోపరిమితి మించిపోయి, చివరకు పెళ్లిళ్లు కూడా చేసుకోలేని దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ పరీక్షల రద్దు, పేపర్‌లీక్‌ల వంటి దుష్ప రిణామాలతో ఆత్మస్థైర్యం కోల్పోతున్న నిరుద్యోగులు ఆత్మహత్యల వైపు పయనిస్తున్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించకపోతే నిజాం పాలనను కేసీఆర్ పునరావృతం చేస్తారని ఆరోపించారు. గజ్వేల్ భూములు కొల్లగొట్టి ఇప్పడు కామారెడ్డికి వస్తున్నారని, దేశమంతా కామారెడ్డి ప్రజల తీర్పు కోసం ఎదురుచూస్తోందని అన్నారు.



### నేడు బోధన్, నిజామాబాద్, ఎల్లారెడ్డిలలో సీఎం కేసీఆర్ పర్యటన

తెలంగాణ సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గులాబీ అధినేత ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గంలో ప్రచారం చేస్తూ ప్రతి పక్షాలకు కౌంటర్ ఇస్తున్నారు. ఇక, కేసీఆర్ ఇప్పటికే 70 నియోజక వర్గాల్లో ప్రచారం పూర్తి చేశారు. ఇప్పడు రెండో విడత ప్రచారంలో ఆయన స్పీడ్ గా దూసుకుపోతున్నాడు. ఇందులో భాగంగానే నేడు నిజామాబాద్ జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన చేస్తున్నారు. అయితే, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి, బోధన్, నిజామాబాద్ నియోజక వర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు.



# బేబీ బ్యూటీకి బంపర్ రెమ్యునరేషన్..

..స్, వెబ్ సిరీస్ లో నటించి ప్రేక్షకులను దగ్గరైన వైష్ణవి ..ష్ దర్శకత్వంలో తెరకెక్కిన బేబీ సినిమాతో సూపర్ ..మాలో వైష్ణవి తన పాత్రకు 100 పర్సెంట్ న్యాయం ..నిమాలోనే చాలా డెప్త్ ఉన్న పాత్రలో తన నటనతో .. ఈ క్రమంలో ఆ హిట్ క్రేజ్ తోనే వరుస అవకాశాలు ..మంలో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు కూడా వైష్ణవితో ..ట్లు తెలుస్తోంది. నూతన దర్శకుడు అరుణ్ భీమవరపు .. వస్తుంది. సినిమాలో దిల్ రాజు ఇంటి హీరో ఆశిష్ ..ల్ లీడ్ గా వైష్ణవిని సెలెక్ట్ చేసినట్టు సమాచారం. ఈ సినిమాలో బేబీ వైష్ణవి కి ఈ సినిమా కోసం దాదాపు 1 కోటి దాకా రెమ్యునరేషన్ ఆఫర్ ఇచ్చారని తెలుస్తుంది. తెలుగు అమ్మాయి హీరోయిన్ గా రాణించడం గ్రేట్.. తోటి స్టార్ హీరోయిన్స్ లాగా కోట్ల కొద్దీ రెమ్యునరేషన్ తీసుకోవడం కూడా గొప్ప విషయమే. రెమ్యూనరేషన్ విషయంలో వైష్ణవి మళయాళ, ముంబై హీరోయిన్స్ కి దీటుగా వస్తుంది. బేబీ క్రేజ్ తోనే వైష్ణవికి నాలుగైదు సినిమాల దాకా ఆఫర్లు వచ్చాయని తెలుస్తుంది. కెరీర్ లో మొదటి హిట్ తర్వాత అవకాశాలు రావడం కామనే కానీ ఆ చాన్సులతో కెరీర్ ని నిల బెట్టుకోవాలి. అందుకే ఆచి తూచి అడుగులేస్తున్నట్టు సమాచారం. ఆశిష్ తో పాటుగా ఆనంద్ దేవరకొండ తో కూడా మరో సినిమా చేస్తుంది వైష్ణవి.

EDITION
..ంబర్ 2023 4PM
www.suryaa.com
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



## సొరంగం ప్రమాదం..
## డ్రిల్లింగ్ పనుల్లో అంతరాయం

ఉత్తరాఖండ్‌లోని ఛార్‌ధామ్ మార్గంలో సొరంగం కుప్పకూలి 40 మంది కార్మికులు చిక్కుబడిపోయిన విషయం తెలిసిందే. 60 గంటలకు పైగా వారు అందులోనే ఉన్నారు. అయితే కార్మికులను రక్షించే పనుల్లో మంగళవారం రాత్రి అంతరాయం ఏర్పడింది. రాత్రి వేళ డ్రిల్లింగ్ పనులు జరుగుతున్న సమయంలో మరోసారి టన్నెల్ శిథిలాలు విరిగిపడటంతో ఇద్దరు సిబ్బంది గాయపడ్డారు. వారిని వెంటనే అక్కడే ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

## ప్రతీకారం కోసం భారత్..
## మరోసారి షాక్ ఇచ్చేందుకు కివీస్

బుధవారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో 2023 ICC క్రికెట్ ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో భారత్ వర్సెస్ న్యూజిలాండ్ జట్లు తలపడ నున్నాయి. ఈ వేదిక కొనసాగుతున్న టోర్నమెంట్‌లో బ్యాటర్‌లకు అనుకూలంగా ఉంది. మొదటి మూడు మ్యాచ్‌లలో 350 కంటే ఎక్కువ స్కోర్లు నమోదు అయ్యాయి. 292 పరుగుల ఛేదనలో ఆఫ్ఘనిస్తాన్‌పై ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 2023 ప్రపంచకప్‌లో ముంబైలో జరిగిన మ్యాచ్‌లో రెండో బ్యాటింగ్ చేసిన జట్టు గెలిచిన ఏకైక మ్యాచ్ ఇదే కావడం గమనార్హం. అయితే, చారిత్రాత్మకంగా వేదిక వద్ద ముందుగా బ్యాటింగ్ చేసే జట్లకు ఎటువంటి భారీ ప్రయోజనం లేదు. ఇక్కడ ఆడిన 27 ODIలలో, మొదట బ్యాటింగ్ చేసిన జట్లు 14 మ్యాచ్‌లు గెలవగా, ఛేజింగ్ చేసిన జట్లు 13 సందర్భాలలో విజయం సాధించాయి. అంతేకాకుండా, వాంఖడేలో జరిగిన చివరి 10 మ్యాచ్‌లలో, జట్లు డిఫెండింగ్, ఛేజింగ్ టోటల్‌లతో ఒక్కొక్కటి ఐదు విజయాలను నమోదు చేశాయి.




**మ్యాచ్ వివరాలు..**

**వాంఖడే స్టేడియంలో టాస్..**

వేదికపై జరిగిన వన్డేల్లో టాస్ పెద్దగా ప్రభావం చూపలేదు. వాస్తవానికి, వాంఖడేలో టాస్ ఓడిన జట్టు (12) గెలిచిన జట్టు కంటే ఎక్కువ గేమ్‌లు (15) గెలిచింది. ఇక్కడ జరిగిన గత 10 వన్డేల్లోనూ ఇదే ట్రెండ్ కొనసాగింది. ఆరు పర్యాయాలు టాస్ గెలిచిన జట్లు ఓడి పోయాయి. టాస్ గెలిచిన 10 సార్లు కెప్టెన్లు బౌలింగ్ ఎంచుకోగా, మిగతా 17 సార్లు మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాయి. అంటే ఈ వేదికపై మొదట బ్యాటింగ్ చేయడానికి ప్రాధాన్యతనిస్తుంది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న జట్టు 17 మ్యాచ్‌ల్లో ఎనిమిది గెలిచి తొమ్మిది మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఫీల్డింగ్ ఎంచుకున్న జట్టు 10కి నాలుగు గెలిచి ఆరు ఓడి పోయింది. ప్రస్తుతం జరుగుతున్న టోర్నమెంట్‌లో, జట్లు రెండుసార్లు మొదట ఫీల్డింగ్ ఎంచుకున్నాయి. రెండు సందర్భాల్లో ఓడిపోయాయి. అయితే మొదట బ్యాటింగ్ ఎంచుకున్న జట్లు ఒక మ్యాచ్‌లో గెలవగా, మరో మ్యాచ్‌లో ఓడిపోయింది. టోర్నమెంట్ వేదికగా జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో టాస్ గెలిచిన జట్టు ఒక్క మ్యాచ్‌లో మాత్రమే గెలుపొందడంతో టాస్ అనేది తుది ఫలితంపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చనే వాస్తవాన్ని బలపరుస్తుంది.

**పేసర్లదే హవా..**

అయితే, వాంఖడేలో ఇప్పటివరకు జరిగిన టోర్నీలో పరిస్థితులు పేసర్లకు ఎక్కువగా అనుకూలంగా ఉన్నాయి. పేసర్లు 6.60 ఎకానమీ రేటుతో 47 వికెట్లు తీశారు. మరోవైపు స్పిన్నర్లు ఓవర్‌కు సగటున 5.9 పరుగులిచ్చి 11 వికెట్లను మాత్రమే సాధించారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో లైట్ల వెలుతురులో కొత్త బంతితో పేసర్లు స్వింగ్, సీమ్ కదలికలను కూడా ఆస్వాదించారు. మొదటి పవర్‌ప్లేలో ఛేజింగ్‌లో ఉన్న జట్టు నాలుగు మ్యాచ్‌ల్లో 17 వికెట్లు కోల్పోయింది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు సంబంధిత వ్యవధిలో కేవలం ఐదు వికెట్లు కోల్పోయింది. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ రెండూ ప్రపంచ స్థాయి ఫాస్ట్ బౌలర్లను తమ ర్యాంక్‌లో కలిగి ఉన్నందున, ఈ సెమీస్ దశను ఎలా ఆడుతుంది అనేది నిర్ణయాత్మకంగా మారనుంది.

## '2028 నాటికి 3వ స్థానానికి భారత్'

2028 నాటికి 32.96 ట్రిలియన్ డాలర్లతో అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తొలిస్థానంలో ఉంటుందని వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అంచనా వేసింది. భారత్ ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, భారత ఆర్థిక వ్యవస్థ 5.94 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని తెలిపింది. అలాగే 23.61 ట్రిలియన్ డాలర్లతో చైనా 2వ స్థానంలో ఉండగా, జర్మనీ 5.46, జపాన్ 5.16, బ్రిటన్ 4.58 ట్రిలియన్ డాలర్లతో 4, 5, 6 స్థానాల్లో ఉన్నాయి.



## కుక్కకాటుపై హైకోర్టు ఆసక్తికర తీర్పు

ఇటీవల కాలంలో వీధి కుక్కల దాడిలో పలువురు చిన్నారులు బలి కావడం తెలిసిందే. అయితే తాజాగా, కుక్కకాటుకు సంబంధించి పంజాబ్-హర్యానా హైకోర్టు ఆసక్తికర తీర్పు వెలువరించింది. ప్రజలపై వీధి కుక్కల దాడుల నేపథ్యంలో హైకోర్టులో 193 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ చేపట్టిన పంజాబ్-హర్యానా హైకోర్టు.. వీధుల్లో శునకాలు, ఇతర జంతువుల దాడిలో పౌరులు గాయపడితే ప్రభుత్వం తప్పక పరిహారం చెల్లించాలని, ఒక్కో పంటి గాటుకు రూ.10 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ఆదేశించింది.



## గ్లోబల్‌స్టార్‌గా ఎదగాలంటే దేశాన్ని ఎందుకు విడిచి వెళ్లాలి?

గ్లామర్.. యాక్టింగ్.. యాక్షన్.. ప్రతి జానర్‌ని అవలీలగా పోషిస్తూ.. చేతినిండా సినిమాలతో దూసుకెళ్తోంది బాలీవుడ్ నాయిక దీపికా పదుకొణె. 'కల్కి 2898 ఏడీ', 'ఫైటర్' లాంటి భారీ చిత్రాల్లో నటిస్తోన్న తను తాజాగా ఓ మీడియా సంస్థతో మాట్లాడింది. పలు సినిమా, వ్యక్తిగత విషయాలు పంచుకుంది. ఆ విశేషాలివి. మోడల్‌గా నా కెరీర్ మొదలు పెట్టా. అక్కడే మంచి పేరొచ్చింది. ఆ సమయంలో నా ఫ్యాషన్ గురూలంతా 'నువ్వు ఇక్కడ ఉంటే ఎదగలేవు. ప్యారిస్, న్యూయార్క్, మిలన్ వెళ్లిపో. బాగా స్థిరపడతావు' అన్నారు. నా దేశం ఇండియా. దీన్ని వదిలి నేనెందుకు వెళ్లాలి? అనుకునేదాన్ని. అయినా గ్లోబల్ స్టార్‌గా ఎదగాలంటే.. వేరే దేశానికి ఎందుకు వెళ్లాలనే సందేహం ఇప్పటికీ నాలో ఉంది. మోడల్‌గా పలు అంతర్జాతీయ బ్రాండ్లకు పని చేశా. ప్రముఖ బ్రాండ్ లూయిస్ వ్యూటన్‌తో పని చేస్తున్నప్పుడు.. వాళ్ల ఉత్పత్తుల పక్కన నా చిన్నచిన్న ఫొటోలు పెట్టి సామాజిక మాధ్యమ ఖాతాల్లో ఉపయోగించుకునేవారు. వాళ్లలా నన్నొక ఇన్‌ఫ్లుయెన్సర్‌లా వాడుకోవడం చిన్నతనంగా అనిపించింది. తర్వాత కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీలో సభ్యురాలిగా ఫ్రాన్స్‌లో అడుగు పెట్టినప్పుడు నా నిలువెత్తు హోర్డింగ్‌లు పెట్టారు. అప్పుడే తొందరపాటు మంచిది కాదనిపించింది. ముంబయికి వచ్చిన కొత్తలో నేను టీనేజర్‌ని. చాలా కష్టాలు ఎదుర్కొన్నా. నా తిండి నేనే సంపాదించుకోవాల్సిన పరిస్థితి. ఒంటరి ప్రయాణం.. వెంట బండెడు లగేజీ. అర్ధరాత్రుల్ల దాకా పని చేసి అదే లగేజీతో క్యాబ్‌లలోనే నిద్రపోయేదాన్ని. ఇలాంటివి నేనెప్పుడూ భారంగా, కష్టంలా భావించలేదు. ఇవన్నీ మనకు మనం చేసుకోవాల్సిందే.



## భారీగా పడిపోయిన వజ్రాల ధరలు..
### సరఫరా నిలిపివేసిన కంపెనీలు

అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గుముఖం పట్టడంతో వజ్రాల ఉత్పత్తి కంపెనీలు సరఫరా నిలిపివేశాయి. ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రాల ఉత్పత్తి సంస్థ డి బీర్స్ ధరలను పెంచేందుకు ముడి వజ్రాల సరఫరాను 35 శాతం, పాలిష్ చేసిన వజ్రాల సరఫరాను 20 శాతానికి పరిమితం చేసింది. రష్యాకు చెందిన ప్రముఖ డైమండ్ కంపెనీ అల్రోసా కూడా వజ్రాల విక్రయాలను నిలిపివేసింది. వజ్రాల ధరలు తగ్గడానికి గల కారణాలను పరిశీలిస్తే.. అందుకు సంబంధించిన రంగాల్లో మందగమనం కనిపిస్తోంది. వజ్రాభరణాలకు మార్కెట్‌లో డిమాండ్ తగ్గింది. దీంతో వజ్రాల ధరలు ఏడాది కనిష్ట స్థాయికి పడిపోయాయి. వజ్రాభరణాల కొనుగోలుకు గతంలో కంటే ఇప్పుడు తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ఖరీదైన లగ్జరీ వస్తువులను కొనుగోలు చేయడానికి బదులుగా, ప్రజలు ప్రయాణాలకు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. చైనాలో వజ్రాల వినియోగం ఎక్కువగా ఉంది. అయితే మహమ్మారి తర్వాత చైనా ఆర్థిక వ్యవస్థ బలహీనంగా పుంజుకోవడం వల్ల అక్కడ డిమాండ్ గణనీయంగా తగ్గింది. అమెరికాలో కూడా ద్రవ్యోల్బణం, ఖరీదైన రుణాల కారణంగా ప్రజలు వజ్రాల కొనుగోలును తగ్గించుకుంటున్నారు. ఈ కారణాల వల్ల వజ్రాల ధరలు తగ్గుముఖం పట్టాయి.

## పాకిస్థాన్‌లో భారీ భూకంపం..
### 4 రోజుల్లో రెండోసారి కంపించిన భూమి




పాకిస్థాన్‌లో బలమైన భూకంపం సంభవించింది. ఉదయం 5.35 గంటలకు సంభవించిన ఈ భూకంపం తీవ్రత 5.2గా నమోదైంది. దీని కేంద్రం 18 కిలోమీటర్ల లోతులో ఉంది. పాకిస్థాన్‌లో గత నాలుగు రోజుల్లో రెండోసారి భూమి కంపించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. భూకంపం గురించి తెలిసిన వెంటనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. పాకిస్థాన్‌లో శనివారం కూడా భూకంపం వచ్చిన సంగతి తెలిసిందే. సాయంత్రం 6:06 గంటలకు సంభవించిన ఈ భూకంపం తీవ్రత 4.1గా నమోదైంది.

**భూకంపం ఎందుకు, ఎలా సంభవిస్తుంది?**

భూమి లోపల ప్లేట్లు ఢీకొనడం వల్ల భూకంపాలు సంభవిస్తాయి. మన భూమి 12 టెక్టోనిక్ ప్లేట్లపై ఉందని జియాలజీ నిపుణులు చెబుతున్నారు. ఈ పలకలు ఢీకొన్నప్పుడు వెలువడే శక్తిని భూకంపం అంటారు. భూమి కింద ఉన్న ఈ ప్లేట్లు చాలా నెమ్మదిగా తిరుగుతూ ఉంటాయి. ప్రతి సంవత్సరం ఈ ప్లేట్లు వాటి స్థలం నుండి 4-5 మి.మీ. ఈ సమయంలో కొన్ని ప్లేట్లు ఇతరుల నుండి దూరంగా ఉంటాయి. మరికొన్ని వాటి క్రిందకు జారిపోతాయి. ఈ సమయంలో ప్లేట్లు ఢీకొనడం వల్ల భూకంపం సంభవిస్తుంది.

## చైనాలో కొత్తగా కొవిడ్ కేసులు



ప్రస్తుతం చైనాలో XBB కరోనా వైరస్ వేరియంట్‌లు విస్తరిస్తున్నాయి. వాటి కారణంగా, అక్టోబర్‌లో దేశంలో 209 కొత్త తీవ్రమైన కోవిడ్ కేసులు సంభవించాయి. అలాగే 24 మంది మరణించినట్లు చైనా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది. దీంతో అక్కడ ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురి అయ్యారు.